ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 28.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య అంతరిక్ష సహకారం సరికొత్త అధ్యాయంలోకి అడుగుపెట్టిందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

2. దేశంలో మెరుగైన రోడ్డు మౌలిక సదుపాయాల వల్ల రవాణా , లాజిస్టిక్స్ వ్యయం గణనీయంగా తగ్గిందని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు.

3. పశ్చిమాసియా సంక్షోభం వేళ దేశంలో క్రూడ్ ఆయిల్ , సహజ వాయువు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగలేదని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు.

4. జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో అథ్లెట్లు అద్భుత ప్రదర్శన తో మొత్తం 40 పతకాలు సాధించి భారత్ 12వ స్థానంలో ఉంది.

**BHARATH FRANCE**

భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య అంతరిక్ష రంగానికి చెందిన సహకారం సరికొత్త అధ్యాయంలోకి అడుగుపెట్టిందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. న్యూఢిల్లీలో ఫ్రాన్స్ ఉన్నత విద్య , పరిశోధన, అంతరిక్ష శాఖ మంత్రి ఫిలిప్ బాప్టిస్ట్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి ఈరోజు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ... ఆరు దశాబ్దాలకు పైగా సాగుతున్న భారత్-

ఫ్రాన్స్ అంతరిక్ష భాగస్వామ్యం... సౌండింగ్ రాకెట్ ప్రయోగాల నుండి గగన్‌యాన్ , ఉమ్మడి ఉపగ్రహ ప్రయోగాల వరకు విస్తరించిందన్నారు. మానవ సహిత వ్యోమ నౌక ప్రయోగాలు , స్టార్టప్‌లు, నూతన స్పేస్, ఈకోసిస్టమ్‌లపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. మరింత బలమైన అంతరిక్ష వ్యవస్థను నిర్మించేందుకు ఇరు దేశాల ప్రభుత్వాలు , కృషి చేస్తున్నాయని మంత్రి స్పష్టం చేశారు.

NSD

**GADKARI - MEDIA CONCLAVE**

దేశంలో మెరుగైన రోడ్డు మౌలిక సదుపాయాల వల్ల రవాణా ,లాజిస్టిక్స్ వ్యయం గణనీయంగా తగ్గిందని కేంద్ర రోడ్డు రవాణా , రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. న్యూఢిల్లీలో నిర్వహించిన మీడియా కాన్ క్లేవ్ లో మంత్రి మాట్లాడుతూ... గతంలో దాదాపు 16 శాతంగా ఉన్న భారత్‌లోని లాజిస్టిక్స్ వ్యయం, ప్రస్తుతం 6 శాతం మేర తగ్గిందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మౌలిక సదుపాయాలే వెన్నెముక అని, రవాణా వ్యయాన్ని తగ్గించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. అలాగే, గత కొన్నేళ్లుగా అస్సాంలో మౌలిక సదుపాయాలు, రవాణా, సమాచార వ్యవస్థలు మెరుగుపడటంతో , పర్యాటక రంగానికి ప్రాధాన్యత లభించిందని మంత్రి చెప్పారు. ఉపాధి అవకాశాల కల్పనకు పరిశ్రమలు, వ్యాపారం, పర్యాటక రంగాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అస్సాం , ఈశాన్య రాష్ట్రాల బలాలు , సామర్థ్యాలను గుర్తించి, ఎదురవుతున్న సవాళ్లను అవకాశాలుగా మలచుకోవాల్సిన అవసరం ఉందని గడ్కరీ స్పష్టం చేశారు.

NSD

**PURI - OIL**

పశ్చిమాసియా సంక్షోభం వేళ , హోర్ముజ్ జలసంధి వద్ద రవాణా ఆటంకాలు ఎదురవుతున్నప్పటికీ, దేశంలో క్రూడ్ ఆయిల్, సహజ వాయువు సరఫరాలో ఇబ్బందుల ను భారత్ విజయవంతంగా అధిగమించిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ తెలిపారు. కోల్‌కతాలో మర్చంట్స్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ

నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ... ప్రపంచ ఇంధన మార్కెట్లలో అనిశ్చితి వాతావరణం నెలకొన్నప్పటికీ , భారత్‌పై దాని ప్రభావం పడకుండా సురక్షితంగా ఉంచగలిగామని మంత్రి చెప్పారు. అయితే, రాబోయే రోజుల్లో అంతర్జాతీయ ఇంధన పరిస్థితి సవాలుతో కూడుకుంటుందని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఈ పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తోందని, ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

NSD

**EV CENTRE - DROUGHT SITUATION**

న్యూఢిల్లీలో జరిగిన రబీ ప్రచారం 2026 వ్యవసాయ జాతీయ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... కర్ణాటక, మహారాష్ట్రలలో కరువు పరిస్థితిని అంచనా వేయడానికి అక్టోబర్ 3న కేంద్ర బృందం కర్ణాటకకు వెళ్తుందని చెప్పారు. కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలను కరువుగా ప్రకటించాయని తెలిపారు. ఈ పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు అండగా నిలుస్తుందని మంత్రి తెలిపారు.

NSD

**BHAGAT SINGH**

దేశ వ్యాప్తంగా నేడు స్వాతంత్ర్య విప్లవ సమరయోధుడు భగత్ సింగ్ 119 వ జయంతి సందర్భంగా పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. భగత్ సింగ్ ధైర్య సాహసాలు స్వాతంత్ర ఉద్యమానికి కొత్త శక్తిని ఇచ్చాయని దేశ గౌరవం కోసం ఆయన చేసిన అత్యున్నత త్యాగం యువత సంకల్పానికి సాహసానికి ప్రత్యేకగా నిలుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించారు.

NSD

**JOSHI - FRENCH MINISTER**

విద్య, పరిశోధన, నూతన ఆవిష్కరణల రంగాల్లో భారత్ , ఫ్రాన్స్ దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈరోజు ఫ్రాన్స్ ఉన్నత విద్య, పరిశోధన, అంతరిక్ష శాఖ మంత్రి ఫిలిప్ బాప్టిస్ట్ తో సమావేశమయ్యారు. ఈ భేటీలో విద్యాసంస్థల భాగస్వామ్యాలు , ఉమ్మడి పరిశోధనలను బలోపేతం చేయడం , సవరించిన అర్హతల పరస్పర గుర్తింపు ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంపై సుదీర్ఘంగా చర్చించారు. అకాడమిక్ అండ్ రీసెర్చ్ కొలాబరేషన్ ప్రమోషన్ పథకం, గ్లోబల్ ఇనిషియేటివ్ ఆఫ్ అకాడమిక్ నెట్‌వర్క్స్,లైఫ్ సైన్సెస్ , హెల్త్ రంగాలలో 'ఫ్రాంకో-ఇండియన్ క్యాంపస్ ' ప్రాజెక్టు కింద భాగస్వామ్యాలపై చర్చలు జరిపారు. ఫ్రాన్స్‌లోని నైస్ నగరంలో ప్రతిపాదిత ఐఐటీ క్యాంపస్ ఏర్పాటు, 'భారత్ ఇన్నోవేట్స్ 2026 ' కింద మరింత సహకారం అందించడంపై ఇరు దేశాల మంత్రులు ఆలోచనలు పంచుకున్నారు. 'భారత్ - ఫ్రాన్స్ ఇన్నోవేషన్ ఇయర్ 2026 ' ద్వారా రెండు దేశాల మధ్య భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే , నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులను తయారు చేయడానికి ఇది ఒక బలమైన వేదికగా నిలుస్తుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

NSD

**ASIAN GAMES**

జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శన కొనసాగిస్తున్నారు. షూటింగ్ , క్రికెట్, కురాష్, బాక్సింగ్ విభాగాల్లో భారత్ ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. మహిళల 25 మీటర్ల పిస్టల్ షూటింగ్ విభాగంలో 21 ఏళ్ల భారత షూటర్ ఈషా సింగ్ 38 పాయింట్లతో రజత పతకం కైవసం చేసుకుంది. మహిళల 400 మీటర్ల హర్డిల్స్‌లో విత్య రామ్‌రాజ్ కాంస్య పతకం సాధించింది. మహిళల 78 కేజీల కంటే తక్కువ బరువున్న కురాష్ విభాగంలో పింకీ బల్హారా కాంస్య పతకం , మహిళల బాక్సింగ్‌లో భారత్‌కు మరో రెండు పతకాలు ఖాయమయ్యాయి.

మరోవైపు పురుషుల క్రికెట్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరగాల్సిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్, వర్షం కారణంగా రద్దయింది. దీంతో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో ప్రథమ స్థానంలో ఉన్న భారత జట్టు డిఫెండింగ్

ఛాంపియన్‌గా సెమీఫైనల్స్ కు అర్హత సాధించింది. సెమీస్‌లో నేపాల్ , శ్రీలంక మ్యాచ్ విజేతతో,భారత్ తలపడనుంది. ప్రస్తుతం భారత్ 4 స్వర్ణాలు , 17 రజతాలు, 19 కాంస్యాలతో మొత్తం 40 పతకాలతో పతకాల పట్టికలో 12వ స్థానంలో ఉంది.

NSD

**BHARAT-UAE**

'భారత్ - యూఏఈ ఉన్నత స్థాయి సంయుక్త టాస్క్ ఫోర్స్ ' 14వ సమావేశం ఈరోజు ముంబైలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కేంద్ర వాణిజ్య , పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పాల్గొని మాట్లాడుతూ ... ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ద్వారా ద్వైపాక్షిక వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరిందని , 2032 నాటికి దీనిని 200 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అంతర్జాతీయంగా పలు సవాళ్లు ఉన్నప్పటికీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో వస్తువుల ఎగుమతులు 15 శాతానికి పైగా వృద్ధి చెందాయని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. అంతరిక్ష సాంకేతికత , నౌకా నిర్మాణం, AI, ఆహార భద్రత, ఫిన్‌టెక్ రంగాలలో ఇరు దేశాల సహకారం విస్తరిస్తోందని మంత్రి పేర్కొన్నారు

NSD

**DELHI GOVT -ACTION PLAN**

వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి జాతీయ రాజధాని ఢిల్లీ ప్రభుత్వం కఠిన చర్యలు ప్రకటించింది. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాల మధ్య ఈరోజు ఢిల్లీలో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కఠిన ఆంక్షలు నవంబర్ 1వ తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి 31వ తేదీ వరకు దుమ్మును రేపే కూల్చివేతలు , బహిరంగ నిర్మాణ కార్యకలాపాలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపింది. ఢిల్లీ ప్రజలకు స్వచ్ఛమైన గాలి , ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందులో భాగంగా

డిసెంబర్ 10, 2026 నుండి వచ్చే ఏడాది జనవరి 20 వరకు అన్ని రకాల నిర్మాణ, కూల్చివేత కార్యకలాపాలపై సంపూర్ణ నిషేధం అమల్లో ఉంటుందని వెల్లడించారు.

NSD

**NEPAL-AVALANCHE**

నేపాల్‌లోని మనాంగ్ జిల్లాలోని హిమ్‌లుంగ్ బేస్ క్యాంప్‌పై భారీగా హిమపాతం పడటంతో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 12 మంది గల్లంతయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలం నుండి నలుగురి మృతదేహాలను వెలికితీసినట్లు మనాంగ్ చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ ముక్తి ప్రసాద్ ఖానాల్ తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో దాదాపు 27 మంది బేస్ క్యాంప్‌లో ఉన్నారని , ఇప్పటి వరకు వారిలో 11 మంది అధికారులను సంప్రదించారని తెలిపారు. హెలికాప్టర్ల ద్వారా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

NSD

**NDMA - FORMATION DAY**

నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ 22వ అవతరణ దినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటోంది. **RISK REDUCTION IN ACTION** అనేది ఈ ఏడాది ఇతివృత్తంగా ఉంది. ఇది విపత్తు ప్రమాద తగ్గించే విధానాలు , విజ్ఞానం, సన్నాహక చర్యలను , ప్రత్యక్ష చర్యలుగా మార్చాలనే ఉమ్మడి ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తుంది. న్యూఢిల్లీలో జరిగిన ఒక సమావేశంలో హోం మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అనూజ్ శర్మ మాట్లాడుతూ ... విపత్తుల నుండి ప్రాణనష్టం జరగకుండా తీసుకునే ప్రయత్నాల అవసరాన్ని పునరుద్ఘటించారు.

NSD

**DRI**

దేశ వ్యాప్తంగా సాగుతున్న బంగారం స్మగ్లింగ్ ముఠా గుట్టును రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ రట్టు చేసింది. దాదాపు 10 కోట్ల రూపాయల విలువైన 6.6 కిలోల విదేశీ బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కొరియర్ నెట్‌వర్క్ ద్వారా సాగుతున్న ఈ వ్యవహారంలో, గత తొమ్మిది నెలల కాలంలోనే సుమారు 475 కోట్ల రూపాయల విలువైన 318 కిలోల స్మగ్లింగ్ బంగారాన్ని రవాణా చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**REV. STOCKS**

దేశీయ స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి ఈక్విటీ సూచీలు తీవ్ర పతనాన్ని నమోదు చేశాయి. ప్రధాన సూచీలు సుమారు 1.5శాతం నష్టంతో ట్రేడ్ అవుతున్నాయి. సెన్సెక్స్ 1 వెయ్యి 58 పాయింట్లు పడిపోయి 72 వేల 838 వద్ద , నిఫ్టీ 341 పాయింట్లు క్షీణించి 22 వేల 800 వద్ద కొనసాగుతున్నాయి.

NSD

**GAURAV DP-1 28.09.26**

**REV CENTRE - DROUGHT SITUATION**

The Centre will dispatch teams to Karnataka and Maharashtra to assess the drought situation in the two states. Talking to reporters in New Delhi, after the inaugural session of National Conference on Agriculture for Rabi Campaign 2026, Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan said that the governments of Maharashtra and Karnataka have declared drought in large parts of their states. He said, Central team will be send to Karnataka on 3rd October to assess the drought situation. The Minister said that Central government stands firmly with the states in this situation.

(**Byte - Shivraj Singh Chouhan)**

The Minister added that there were initial concerns that the El Niño effect could reduce the sowing area and pose significant challenges. However, Mr Chouhan said, the country has almost met its Kharif sowing targets. Mr. Chouhan reaffirmed the Government's commitment to ensuring adequate availability of fertilizers across the country. He expressed his gratitude to the Prime Minister Narendra Modi for ensuring adequate fertilizer availability despite challenging circumstances. The Minister also emphasized the importance of balanced use of fertilizer to protect health of the soil. He announced that a nationwide campaign - Khet Bachao Abhiyan will be undertaken to ensure that fertilizer application is based on Soil Health Card recommendations, specifically addressing the soil's nutrient deficiencies.

(**Byte - Shivraj Singh Chouhan)**

**<><>DIPENDRA/BHANU/1335**

**GAURAV DP-1 28.09.26**

**NDMA - FORMATION DAY**

The National Disaster Management Authority (NDMA) is commemorating its 22nd Formation Day today. The theme for this year's formation day is Risk Reduction in Action, reflecting the collective endeavour towards translating disaster risk reduction policies, knowledge and preparedness measures into concrete action at all levels. Addressing a gathering in New Delhi, Additional Secretary, Ministry of Home Affairs, Anuj Sharma, stressed the need for concerted efforts to achieve the goal of zero casualties from natural disasters. He said that under the guidance of Prime Minister Narendra Modi, the country has undergone significant transformation in disaster management, particularly in response, rescue and relief operations. He noted that fatalities caused by natural disasters have declined steadily in recent years.

**<><>DIPENDRA/1249**

**SANJIO EP-I 28.09.2026**

**DELHI GOVT-ACTION PLAN**

The Delhi government has announced a ban on dust-generating demolition activities and outdoor civil construction activities from 1st November to 31st January next year. The decision was taken during the meeting held today between Union Environment, Forest and Climate Change Minister Bhupender Yadav and Delhi Chief Minister Rekha Gupta to review the Delhi Government's Air Pollution Mitigation Action Plan. The Chief Minister said, providing clean air and a healthy environment to the residents of Delhi is the topmost priority of the government. She said that Pollution control is not a subject limited to just one season for all. The Delhi Government has announced several measures to curb air pollution in the national capital. A complete ban on construction and demolition activities will be in force from 10th December, 2026 to 20th January next year. <><><> **NITIKA/DIPENDRA/1534HRS**

**SANJIO EP-I 28-09-2026**

**DRI-GOLD SEIZURE**

The Directorate of Revenue Intelligence (DRI) has busted a pan-India gold smuggling syndicate with a seizure of over 6.6 kg of foreign-origin smuggled gold worth around over 10 crore rupees. The Finance Ministry said that the syndicate operated through the courier network and had transported 318 kilogram smuggled gold worth 475 crore rupees through courier channels in the past nine months. Eleven persons have been

arrested related to the case, including one of the masterminds. Further investigation on the matter is currently underway. <><><>**PRIYA/1535 HRS**

**SANJIO::RZ EP-I 28-09-2026**

**INDIA-UAE**

India has set an ambitious target of raising its total exports of goods and services from 863 billion dollars last year to one trillion dollars this year. Union Minister of Commerce and Industry Piyush Goyal said merchandise exports have grown by more than 15 per cent in the first six months of the current financial year, despite global challenges.

Addressing the media after the 14th meeting of the India-UAE High-Level Joint Task Force on Investments in Mumbai, Mr Goyal said bilateral trade has doubled to around 100 billion dollars under the India-UAE Comprehensive Economic Partnership Agreement. The two countries now aim to take it to 200 billion dollars by 2032.

The minister said the UAE has already invested about 25 billion dollars in India and has indicated intent to invest another 25 billion dollars soon, with a long-term investment target of 100 billion dollars.

Mr Goyal said cooperation is expanding in space technology, shipbuilding, food security, agri-innovation, logistics, artificial intelligence, energy security and fintech.

On the food sector, he said greater collaboration will give Indian farmers an assured market and create jobs for youth and MSMEs in processing, packaging and exports. India's food and marine product exports already exceed five lakh crore rupees. The Minister also highlighted the growing popularity of the "One District One Cuisine" initiative and said the government wants to expand it across the country.

In the space sector, he highlighted the success of Indian private startups, including the first private company to launch a rocket on its maiden attempt, satellite manufacturing, and work on orbital debris cleaning technology.

For energy security, studies are on for expanding strategic petroleum reserves with UAE support. Greater liquefied natural gas (LNG) and liquefied petroleum gas (LPG) supplies and possible subsea gas pipelines are also being explored. In the maritime sector, Mr Goyal said six areas of cooperation have been identified, including modern ports, ship manufacturing, repair and container making. He said a dedicated working

group will be set up, to be led by India's Ministry of Ports, Shipping and Waterways. India's port capacity, which doubled in the last decade, will need to double again, and the UAE is expected to be a key investor. On fintech, the Minister noted that UPI use in the UAE is growing rapidly. Future cooperation will focus on cyber security, AI-based financial services and startups, with good investment potential from the UAE. Mr Goyal said the India-UAE FTA, concluded in less than 90 days, set a global benchmark and reflects the strong trust between the two nations.

**<><><> C PRARTHANA, SWEETY JAIN/ MUMBAI/ MAIL/1548**

**SANJIO EP-II 28-09-2026**

**ASIAN GAMES-1700 HRS**

India continued its **impressive** medal-winning run at the Asian Games in Aichi-Nagoya, Japan today, with athletes making their mark across shooting, cricket, kurash and boxing. The country added **FOUR** more medals to its tally so far today, while the Indian men's cricket team also advanced to the semi-finals.

Athlete Gulveer Singh has won his second silver medal at the ongoing Games, finishing runner-up in the men's 1,500-metre event. Gulveer clocked a personal best of 3 minutes 37-point-92 seconds to claim the silver medal. The athlete had earlier won silver in the men's 10,000 metres event.

In shooting, Esha Singh has won the silver medal in the women's 25-metre pistol individual event. The 21-year-old Indian shooter finished second with a score of 38 points.

Athlete Vithya Ramraj has won the bronze medal in the women's 400-metre hurdles, setting a new national record in the process. Ramraj clocked a personal best of 54-point-75 seconds to finish third and broke a more than four-decade-old national record created by the legendary P T Usha.

India also secured a bronze medal in Kurash, with Pincky Balhara finishing third in the women's under-78-kilogram category. Balhara defeated South Korea's Lim Garam 3-nil in the quarterfinals to secure her place on the podium.

In boxing, India has assured itself of three more medals, with Lovlina Borgohain, Priya Ghanghas and Kapil Pokhariya advancing to the semi-finals in their respective weight categories. Olympic medallist Lovlina

defeated South Korea’s Seong Suyeon by a unanimous 5-nil verdict in the quarterfinals of the 75-kilogram category. Priya also booked her place in the semi-finals of the women’s 60-kilogram category. She defeated Tajikistan’s Mijgona Samadova 5-nil in the quarterfinals.

Kapil Pokhariya moved to the last four with 5-0 win over South Korea's Kim Gichae in Men's 90kg category.

Meanwhile, the Indian men’s cricket team has advanced to the semi-finals without taking the field. Its quarterfinal against Afghanistan was abandoned due to inclement weather in Aichi-Nagoya. As the defending champions, India progressed on the basis of its higher position in the ICC T20 International rankings. India are ranked number one, while Afghanistan are currently tenth. India will face the winner of the quarterfinal between Nepal and Sri Lanka in the semi-final. India’s 4x100-metre relay team qualified for the final today. The Indian quartet of Gurindervir Singh, Abinaya Rajarajan, Animesh Kujur and Haritha Bhadra clocked 41-point-54 seconds to finish second in their heat and third overall. With the performance, the Indian team secured its place in the final, which will be held tomorrow.

In Squash, the Indian women's and men's teams marched into the quarterfinals. Indian women, seeded third, got past Japan while Men's team defeated South Korea to seal a place in the last eight stage.

**India are currently 12th in the Asian Games medal standings, with a total of 41 medals - four gold, 18 silver and 19 bronze**. **<><><> SWATI/NET/1652**

**GAURAV DP-1 28.09.2026**

**REV. BHAGAT SINGH VC**

The nation is paying homage to revolutionary freedom fighter Bhagat Singh on his 119th birth anniversary today. It was on this day in 1907, Bhagat **Singh** was born to in village Banga in the Lyallpur district of Punjab, now in Pakistan. More from our correspondent:

**V/C-AMAN ENG/HIN**

***Shaheed E Azam Bhagat Singh's desire to fight against the British was inspired by his family’s involvement in the freedom struggle, in which his grandfather, father, and uncles actively participated. He became a prominent revolutionary who joined the freedom movement against British rule and advocated for***

***complete independence. Shaheed E Azam threw non-lethal bombs in the Central Legislative Assembly in 1929 to protest repressive colonial laws, deliberately surrendering afterwards. He was arrested and executed by the British in 1931. Bhagat Singh's martyrdom sent a wave of anger and inspiration across the nation, turning his sacrifice into a powerful symbol of resistance. His courage stirred the youth and gave fresh momentum to India's freedom struggle, strengthening the resolve to break the chains of colonial rule. Aman Yadav, Akashvani News, Delhi***

**<><>AMAN/1310 HRS**

**SANJIO EP-II 28-09-2026**

**NEPAL-AVALANCHE**

In Nepal, at least four people lost their lives and 12 others are missing after an avalanche struck the base camp of Mount Himlung in mountainous Manang district. According to Manang's Chief District Officer Mukti Prasad Khanal, the bodies of four people have been recovered from the site. Two bodies have been airlifted to Kathmandu, while two others have been brought to Chame, the district headquarters. More than two dozen expedition guides and support staff from various expedition companies were believed to have been stationed at the base camp of the 7,126-meter-tall mountain when the avalanche struck the area. They had been preparing the site by fixing ropes and setting up tents ahead of the autumn climbing season. Officials said 11 people have made contact following the incident, while 27 people were believed to have been at the base camp when the avalanche hit. Rescue operations are underway with helicopters deployed to the affected area. Improved weather conditions have helped rescue efforts after several days of heavy rainfall triggered landslides and flooding in parts of Nepal, including Manang. The incident comes just a month after a catastrophic flooding disaster near the Nepal-China border, triggered by a huge glacier collapse and landslide, killed more than 1,400 people and left more than 5,000 missing. <><><>**SWATI/IANS/1618**

**SANJIO EP-I 28-09-2026**

**JITENDRA SINGH-INDIA FRANCE MEET**

Union Science and Technology Minister Dr Jitendra Singh has highlighted that India-France Space Cooperation entered new phase with focus on human spaceflight, start-ups and new space ecosystem. The Minister said this today during a meeting with a high-level French delegation led by French Minister for Higher Education, Research and Space, Philippe Baptiste in New Delhi. Dr Singh said the long-standing relationship India and France now provides an opportunity to build a larger ecosystem by bringing together governments, research institutions, industries and start-ups, including through deeper engagement in the rapidly expanding space sector. Further, he underlined that the India-France Space partnership spans over six decades, from sounding rocket experiments to Gaganyaan and Joint Satellite Missions. He also noted that the ongoing transformation of India's space sector has created new possibilities for the two countries to expand cooperation beyond government institutions and established agencies. Referring to India's space-sector reforms and the growth of the private ecosystem, he said more than 4 hundred Indian space start-ups are now engaged in areas including rocket building, satellite building and space applications. The Minister added that the next phase of cooperation between the two countries can bring together government institutions, industries and start-ups on both sides to create a larger ecosystem and wider resource pool. Dr. Singh also pitched for wider Government-Industry and Start-up Collaboration in Space Sector.

**<<<>>> PRIYA/1703**

**SANJIO EP-I 28.09.2026**

**GADKARI-MEDIA CONCLAVE**

Union Road Transport and Highways Minister Nitin Gadkari today said that logistics cost of the country has reduced due to good road infrastructure. The Minister was speaking at a private media conclave in New Delhi. Mr Gadkari said that India's logistics cost, which was earlier around 16 per cent, has declined by about 6 per cent based on studies by IIM Bengaluru, IIT Kanpur and IIT Chennai. The Minister also stressed on the role of road infrastructure in reducing logistics costs and said that road infrastructure is the backbone of Indian economy. He also said that tourism sector in Assam has witnessed a boost in the recent years. Mr Gadkari

further said that infrastructure, transport and communication have improved in the state in the last few years. The Minister added that industries, trade and tourism are essential for creating employment opportunities. He also stressed the need to identify the strengths of Assam and the Northeast and turn existing challenges into opportunities.

**BYTE-NITIN GADKARI**

**<><>RISHU/DIPENDRA/1715**

**SANJIO EP-I 28.09.2026**

**JOSHI - FRENCH MINISTER**

Union Education Minister Pralhad Joshi today met French Minister for Higher Education, Research and Space Philippe Baptiste to further strengthen India-France cooperation in education, research and innovation. The two sides discussed expanding student and faculty mobility, strengthening institutional partnerships and joint research, and advancing the revised Mutual Recognition of Qualifications Agreement. They also discussed collaborations under the Scheme for Promotion of Academic and Research Collaboration, The Global Initiative of Academic Networks and the Franco-Indian Campus in Life Sciences and Health. The proposed IIT campus in Nice and further cooperation under Bharat Innovates 2026 were also discussed. ..The India-France Year of Innovation 2026 offers a strong platform to deepen these partnerships, foster innovation and build future-ready talent through closer academic and research linkages between the two countries.

**<><>NITIKA/AMAN/1727**

**SANJIO:: KAVITA EP-I 28.09.2026**

**PURI-OIL**

Union Minister for Petroleum and Natural Gas Hardeep Singh Puri today said India has so far successfully navigated disruptions to crude oil and natural gas supplies amid the ongoing West Asia crisis and disruptions in the Strait of Hormuz. Addressing an event organised by the Merchants' Chamber of Commerce and Industry in Kolkata, Mr. Puri said India has remained insulated from the turbulence in global energy markets despite the uncertainty. The Union Minister, however, acknowledged that the global energy situation remains challenging going forward. He assured that the government is closely monitoring the situation and will ensure that the

disruptions do not get out of control.

**<>PUNEET SAXENA/ PTI/ 1725**